అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)

కాకినాడ

# తెలుగు శాఖ

## 2024-25

## కార్యక్రమాలు

# 2024-2025 విద్యా సంవత్సరం తెలుగు విభాగ కార్యక్రమాలు

## తెలుగు విభాగము 10-07-2024 **Online** Board Of Studies సమావేశము






# తెలుగుభాషా దినోత్సవం (29-08-2024)

తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, మాతృభాష గీతాలు, సామెతలు, ఒక్క నిమిషం తెలుగులోనే మాట్లాడటం వంటి అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగింది.






# తెలుగుభాషా దినోత్సవం(29-08-2024)

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, గణిత శాస్త్ర విభాగం అధ్యక్షులు మరియు వైస్ ప్రిన్సిపాల్ అయిన శ్రీ జీవిఎస్ దీక్షితులు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలుగు భాషా సౌందర్యం అనే అంశంపై ప్రసంగిస్తూ తెలుగు భాషలో ఉన్నటువంటి గొప్పతనాన్ని ఛందో రీతులను, ఆ ఛందస్సు నేర్చుకోవడం వల్ల వచ్చేటువంటి లాభాలను, భాషలోని శ్రావ్యత పద సంపద మొదలైనటువంటి అంశాలను గురించి వివరించారు. భారత భాషలలో అతిప్రాచీనమైన సంస్కృతం, తమిళం, తెలుగు భాషల్లో ఉన్నటువంటి వివిధ శాస్త్రీయమైన అంశాలను, సంస్కృతిలో భాష యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు. గణిత శాస్త్ర ఆచార్యులైనప్పటికీ తెలుగులో హరీశ్వర శతకం, శ్రీ సాయి శతకం మొదలైన నాలుగు శతకాలను రచించిన దీక్షితులు గారి ప్రసంగం విద్యార్థులను ఎంతో ఆకర్షించింది.



# శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం మరియు శ్రీ గుఱ్ఱం జాషువా గార్ల జయంతి

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం జయంతి (26-9-2024) మరియు శ్రీ గుఱ్ఱం జాషువా గార్ల జయంతి (28-9-2024) సందర్భంగా ఏర్పాటు చేసిన తరగతి సాహితీ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి గారు జాషువా సాహిత్యంలోని మానవతా దృక్పథాన్ని, చిలకమర్తి సాహిత్యంలోని దేశభక్తిని వివరించారు, కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ డి.కృష్ణ గాయత్రి గారు చిలకమర్తి జీవిత విశేషాలను వివరించగా, చరిత్ర అధ్యాపకులు వై. సీతామహాలక్ష్మి గారు చిలకమర్తి వారి దేశభక్తిని చాటి “భరతఖండంబు చక్కని పాడియావు" పద్యాన్ని గురించి వివరించారు. విద్యార్థులు జాషువా, చిలకమర్తి వారి సాహితీ కృషిని వివరించారు.



# అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం( 21 ఫిబ్రవరి -2025)

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి అనంతలక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహిత్యం సరైన నిర్ణయం తీసుకుని జీవితాన్ని వృద్ధి పథంలో నడిపించుకోవడానికి ఉపకరిస్తుందని జీవన విధానాన్ని నేర్పిస్తుందని, కొన్ని సందర్భాల్లో క్లిష్ట సమస్యలకు పరిష్కారాలను చూపిస్తుందన్నారు. మన తెలుగు భాషలోని కథలు, పాటలు, కావ్యాలు విశేషాలను ముందు తరాలకు అందించాలని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగరాయ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కాళ్ళకూరి శైలజ గారు మన భాష మన ఉనికి అనే అంశంపై మాట్లాడుతూ సాహిత్యం మానవ సంబంధాల సంక్లిష్టతను పరిష్కరించి సహానుభూతిని పెంపొందించేందుకు కృషి చేస్తుంది.



డా.కె.శ్యామలాదేవి గారు 03-03-2025 వ తేదీన ఈనాడు పత్రిక కాకినాడ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీ ల్లో వ్యాసరచన వక్తృత్వం పోటీలకు న్యాయ నిర్ణేత(జడ్జి)గా పాల్గొనడం జరిగింది.



డాక్టర్ పసుపులేటి నాగమల్లిక గారికి సాహిత్య సాంస్కృతిక భాష, కళా రంగాల కోసం వేదిక వారి ఉత్తమ మహిళా పురస్కారం-2025 లభించింది.

**డా. పసుపులేటి నాగమల్లిక**



జిల్లా కేంద్రం కాకినాడలోని ఎ.ఎస్.డి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు, ప్రముఖ కవయిత్రి డా. పసుపులేటి నాగమల్లికను సాహిత్య, సాంస్కృతిక, భాష, కళా రంగాల ప్రోత్సహక వేదిక (కాకినాడ) వారి ఉత్తమ మహిళా పురస్కారం-2025 సత్కరించారు. దాడి చంద్రశేఖర రావు నిర్వహణలో జరిగిన ఈకార్యక్రమంలో సభాధ్యక్షులు దాడి పద్మజ), విశ్వశాంతి అవార్డు గ్రహీత జి. కల్యాణి చేతుల మీదుగా డా. నాగమల్లిక ఈ పురస్కారం అందుకున్నారు. సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్నందుకు ఆమెను ఈ పురస్కారం వరించింది. డా. నాగమల్లికను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. అనంతలక్ష్మి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సువర్చల, ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ ఎం. వసంతలక్ష్మి, తెలుగు అధ్యాపకులు డా. డి. కృష్ణ గాయత్రి, డా.కె శ్యామల తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆమెను అభినందించారు.